This question paper contains 3 printed pages]

Roll No. | | | | | | | | | | | |

S. No. of Question Paper : **7888**

Unique Paper Code : **72082808** GC

Name of the Paper : **MIL Communication (Telugu)**

Name of the Course : **Ability Enhancement Compulsory Course**

Semester : **I**

Duration : **3 Hours** Maximum Marks : **75**

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. ఢిల్లీలో తెలుగువారి స్థితిగతులను వివరిస్తూ మీ బంధువును ఉద్దేశించి ఒక లేఖ వ్రాయండి.

*లేదా*

మీ ప్రాంతంలో పార్కుల కొరత సమస్యను గురించి పట్టణాభివృద్ధి శాఖాధికారికి ఒక ఉత్తరం వ్రాయండి. 15

2. తెలుగు పత్రిక నిర్వహించిన కథానికల పోటీలో గెలుపొంది - బహుమతిని అందుకొంటున్న సందర్భంగా సభలో మీ ప్రసంగాన్ని రూపొందించండి.

*లేదా*

స్థానిక ఎం.ఎల్.ఎ గా ఎన్నికలలో నిలబడి ప్రజలు మీకు, మీ పార్టీకి వోటువేయాలని కోరుతూ ఒక ప్రసంగాన్ని చేయండి. 15

3. రైలు ప్రయాణంలో పరిచయమైన ఇద్దరు వ్యక్తులు తమతమ రాష్ట్రాలలో స్త్రీల భద్రతను గూర్చి కావించిన సంభాషణను కూర్చండి.

*లేదా*

శాస్త్రీయ సంగీతానికి ప్రసార మాధ్యమాలలో లోపిస్తున్న ఆదరణను గురించి ఒక ముఖాముఖీ కార్యక్రమాన్ని రూపొందించండి. 15

4. ఈ క్రింది అంశాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

నన్ను తెలుగులో వ్యాసం అంటారు, నా పొరుగున వున్న కన్నడం వారు నన్ను ప్రబంధ, నిబంధ అని అంటారు. ఇటుపక్క పొరుగువారయిన మహారాష్ట్రులు, హిందీవారు నిబంధ, లేఖ అని అంటుంటారు. ఇప్పుడు సంస్కృతం వారుకూడ లేఖ అని అంటున్నారు. ప్రబంధ, నిబంధ అంటే నాకు కంపరం పుడుతుంది; నన్ను ఎవరో ఏదో చట్రంలోబిగించినట్టు అనిపిస్తుంది. పాప ం! వాళ్ళ అభిప్రాయమేమో పరిమితమైన దేశకాలాలలో నా స్వరూపం తెలుపడమే.ఇక, లేఖ అనే మాట వ్రాతకు ఉపయోగపడేదంటా లేఖ్యే కదా! నా ప్రత్యేకత ఏముంది? కనుక 'వ్యాసం' అనేదే నాకుచాల నచ్చింది.

P.T.O.

మీరు ఏ సంస్కృత నిఘంటువు నన్నా తిరగవేయండి.వ్యాస అనే పదానికి అర్థాలు ఇలా ఉంటాయి: పరాశరపుత్రుడు, వేదాలను వింగడించిన వాడు అయిన వ్యాసభగవత్పాదుడు, విస్తృతి, ఒక విధమైన కొలత, వృత్తక్షేత్ర మధ్యరేఖ, పౌరాణికుడు, వింగడించడం, విడదీయడం, భాగించి కలపడం, వివరించడం.

ఆంగ్లంలో Essay అంటే ప్రయత్నించు, పరీక్షించు, చేసి చూడు అని అర్థాలు. ఆంగ్లేయుల దేశంనుంచి అది మన దేశానికి వచ్చింది. అది వివిధ విషయాలను తెలుపుతూ నన్ను ఆకర్షించింది. నేను దానిలోని మంచిని గ్రహించాను. కేవలం తత్వశాస్త్రవిషయాలలోనే సంచరిస్తున్న నేను essay లాగ భౌతిక విషయారామంలో విహరించసాగాను.

ఆ కాలంలోనే వీరేశలింగంగారనే గొప్ప సంఘసంస్కర్త, వీరాగ్రేసరుడు అయిన విద్వాంసుడు ఉన్నాడు.ఆయన తవభావప్రచారం కోసం నన్ను ఎడాపెడా వాడాడు. సంఘం, సాహి త్యం, న్యాయస్థానం, బ్రాహ్మమందిరం: ఒక్కటేమిటీ,పలుచోట్ల నన్ను ఆయన తిప్పి కొత్త ప్రపంచాన్నే చూపాడు. ఆయన నన్ను ఉపన్యాసమనీ, వ్యాసమనీ పిలవడంప్రారంభించారు. చివరకు నాకు "వ్యాస"మనే పేరే రూఢమైంది.

నేను అప్పటినుండి చాలా రంగాలకు పాకాను. ఒక మహాసామ్రాజ్యాన్నే శాసించడానికి ప్రయత్నించానన్నా అతిశయోక్తి కాదు. ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభానికి నా సామ్రాజ్యం సువిశాలమయింది. పత్రికలు నన్ను బాగా ఆదరించాయి. ప్రజలకు ఏ సంగతి వివరించాలన్నా నా అవశ్యకత వారికి తెలియవచ్చింది. కాని, కథలకు, కవితలకు, నవలలకు ఇవన్నీ నాతోపాటు వ్యాప్తిలోనికి వచ్చినట్టివే ఉన్నంత జనాదరం నాకు ఉండేది కాదు. నిజానికి నా అవసరమే ఎక్కువ. ఏ సంగతి వివరించాలన్నా నేను తప్పనిసరి. కాని మోజు మాత్రం వాటిపైనే. వాటికే సన్మానాలు, సత్కారాలుమూ.

<@ ప్రశ్నలు @>

1. 'వ్యాసము'ను ఇతరభాషలలో ఏమని పేర్కొంటారు?
2. వ్యాసము అన్న పదానికి గల అర్థాలేమిటి?
3. వ్యాస శబ్దానికి ఆంగ్లంలోని అర్థాలను వివరించండి.
4. ఆధునిక కాలంలో వ్యాసానికి లభించిన ఆదరణకు కారణాలేమిటి?
5. ఈ రచనకు ఒక భావయుక్తమైన శీర్షికను నిర్ణయించండి. 3X5=15

5. ఈ క్రింది ప్రస్తావికను చదివి,*యథాతథ పదాలకు భంగం కలుగకుండా* మీ మాటలలో సంక్షిప్తం చేయండి:

కుటుంబంలో మహిళకు గల స్థానం దేవాలయంలో దేవతకు గల స్థానం వంటిదని వేమన ప్రశంసించాడు. ఆమె సద్గుణవతి అయితే చీకటింటిలో దీపం వెలిగినట్లు ఇల్లంతా కాంతితో నిండుతుందని అభివర్ణించాడు. భారతీయసమాజంలో పురుషస్వామ్య వ్యవస్థ వల్ల స్త్రీలకు ఏర్పడిన దుఃస్థితిని గురించి వేమన పరిపరివిధాల వాపోయాడు. స్త్రీలను దేవదాసీలుగా, వేశ్యలుగా మార్చిన మతాచారాలను నిందించాడు. ఆ దురాచారాన్ని ఒక

వృత్తిగా, ఒక కులంగా పరిగణించడాన్ని ఆయన సహింపలేకపోయాడు. యౌవనం ఉన్నంత కాలం అమెకు ఇచ్చిన స్థానాన్ని మఱచి, అ యౌవనం తొలగి ముసలితనం దాపురించినపుడు పురుషులు ఆమెను ఎంత హీనంగా చూస్తారో వేమన పలుమార్లు విమర్శించాడు.

మహిళలను వేశ్యలుగా మార్చిన వ్యవస్థ అమెను ఎన్ని విధాల నీచంగా చిత్రీకరించిందో చూసి వేమనకు తీవ్రమైన బాధ కలిగింది. కసాయివాడు జంతువుల మాంసాన్ని కోసి దానితో వ్యాపారం సాగించినట్లు మగవారు స్త్రీల శరీరంతో ఆడుకోవటం మాంసవిక్రయం వంటిదేనని తన పద్యాలలో విమర్శించాడు. హైందవధర్మంలోని మతాచారాలలో, కర్మకాండలలో, కులవ్యవస్థలో ఉన్న లోపాలను విమర్శించి, సంఘంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను తూర్పారబట్టిన ప్రజాకవి ఆయన. మానవత్వం లోపించిన సమాజంలోనే మహిళలకు అసమానత ఉంటుందని, మహిళను గౌరవించటం నేర్చుకోని సమాజంలో అభ్యుదయం సాధ్యం కాదని ప్రవచించాడు. తనకు అందివచ్చిన అనుభవాలను ఆటవెలదులలో "విశ్వదాభిరామ! వినుర వేమ!" అన్న మకుటంతో శతకరూపంలో చాటిచెప్పాడు. **15**